నేడు సర్వే సిబ్బందికి శిక్షణ తరగతులు

జహీరాబాద్, అక్టోబర్ 29: బీసీ కులగణన ఇంటింటి సర్వే సిబ్బందికి బుధవారం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు జహీరాబాద్, న్యాల్‌కల్ మండల అభివృద్ధి అధికారులు మహేందర్‌రెడ్డి, రాజశేఖర్ తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరాల్లో ఆయా మండలాల్లోని గ్రామాల్లో కుల గణన సర్వే చేపట్టే సిబ్బందికి సంబంధిత అధికారులు, శిక్షకులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులకు ఆయా మండలాలకు చెందిన కులగణన అధికారులు, సర్వే సిబ్బంది తప్పక హాజరుకావాలని కోరారు.

జహీరాబాద్ కమిషనర్‌గా ఉమామహేశ్వర్‌రావు

జహీరాబాద్, అక్టోబర్ 29: జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఉమామహేశ్వర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మెదక్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్‌గా ఉమామహేశ్వర్‌రావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంలో మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి పాటుపడుతానని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర్ పేర్కొన్నారు.

దుర్గా భవానికి తొలిపూజ

కోహీర్, అక్టోబర్ 29: మండలంలోని దిగ్వాల్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహానికి మంగళవారం తొలి పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలోని అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి నిర్వహించారు. అమ్మవారికి 41రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న భక్తులు పూజల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, శ్రీనాథ్‌జోషి, అమర్‌నాథ్‌జోషి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

జహీరాబాద్, అక్టోబర్ 29: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో న్యాల్‌కల్, హద్నూర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఫర్వీనా అస్మా, విష్ణువర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు మహేశ్వర్, ఇసాక్, సందీప్, గోపాల్, భాగ్య, దయానంద్, శైలజ, శేఖర్, భాగ్యలక్ష్మి, ఉదయ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న టీపీటీఎఫ్ నాయకులు

అందోల్, అక్టోబర్ 29: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సర్పరాజ్‌అలీ అన్నారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డీఏలు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నగేశ్, అనిల్, పవిత్ర, కార్యదర్శులు నిర్మల, అమృత్, పద్మజ పాల్గొన్నారు.

పార్కు పనుల పరిశీలన

పార్కు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, అక్టోబర్ 29: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని బాలవిహార్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను బల్దియా ఏఈ ప్రభుతో కలిసి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలవిహార్ పార్కుని రూ.50లక్షలతో అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయించి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ఐలేశ్, మల్లేశ్, పీటర్, మహేశ్, నవీన్, ఖాజా, నాగభూషణం ఉన్నారు.

దొడ్డు రకానికీ బోనస్ చెల్లించాలి

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నాగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, అక్టోబర్ 29: రైతులు పండించే అన్నిరకాల ధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లించాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హత్నూర మండలం నాగారం, రొయ్యపల్లి, పల్పనూర్, బోర్పట్ల, గుండ్లమాచునూర్, సాదుల్లానగర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచేందుకు కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. రైతులు పండించిన అన్నిరకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలన్నారు. కొనుగోలుకేంద్రాల వద్ద అన్నిరకాల సౌకర్యాలు కల్పించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కొనుగోలుచేసిన ధాన్యం డబ్బులను సకాలంలో రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, నాయకులు నర్సింహారెడ్డి, ఆగమయ్య, ఇబ్రహీం, ఎల్చాల మధు, శేఖర్‌గౌడ్, కిషోర్, అజ్జు, సురేశ్‌గౌడ్, అంబటి అర్జున్, సాజిద్, సురేందర్‌రెడ్డి, కృష్ణ, వీరేందర్ పాల్గొన్నారు.

దుకాణాలను వ్యాపారులకు అప్పగించాలి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు, వ్యాపారులు

జహీరాబాద్, అక్టోబర్ 29: జహీరాబాద్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్స్ దుకాణాలను వేలంపాటలో దక్కించుకున్న వ్యాపారులకు వెంటనే అప్పగించాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, వ్యాపారులు కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రూ.11 కోట్లతో పట్టణంలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్స్ 67 దుకాణాలను నిర్మించిందన్నారు. 2023 ఫిబ్రవరి 8న నిర్వహించిన వేలంపాటలో వ్యాపారులు రూ.2.50 లక్షలకు 57 దుకాణాలను దక్కించుకున్నారన్నారు. గత ఫిబ్రవరి 23న జహీరాబాద్‌లోని మున్సిపల్ శాఖ సమావేశంలో మంత్రి దామోదర దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత కాంట్రాక్టర్‌ను రప్పించి, బకాయి బిల్లుల విషయమై చర్చించి దుకాణాలను సంబంధించిన తాళాలను కలెక్టర్ వల్లూరి క్రాంతి అప్పగించారని గుర్తుచేశారు. ఈ దుకాణాలను వ్యాపారులకు కేటాయించి దాదాపు 20 నెలలు గడుస్తున్నా నేటికీ అప్పగించలేదన్నారు. ఇప్పటికైనా వ్యాపారులకు దుకాణాలు అప్పగించాలని కోరారు.

సమైక్యతా శిబిరానికి 'తారా' విద్యార్థిని

విద్యార్థిని నిఖితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 29: జాతీయ సమైక్యతా శిబిరానికి తారా ప్రభుత్వ కళాశాల విద్యార్థిని ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థిని నిఖితను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో హర్యానాలోని జిన్డ్ పట్టణంలోని రణబీర్ సింగ్ విశ్వవిద్యాలయంలో నవంబర్ 12 నుంచి 18 వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో నిఖిత పాల్గొననున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఎంపికైన ఆరుగురిలో తారా కళాశాల నుంచి ఒకరు ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన స్తంభాలతో ఇబ్బందులు

పల్పనూర్ శివారులో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటుచేస్తున్న విద్యుత్ స్తంభాలు

హత్నూర, అక్టోబర్ 29: మండలంలోని పల్పనూర్ ప్రధాన రహదారి పక్కన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయొద్దని గ్రామస్తులు కోరుతున్నారు. మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామ ప్రధాన రహదారి పక్కనే ఓ ప్రైవేటు పరిశ్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పంచాయతీ అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం రోడ్డుపక్కన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండటంతో భవిష్యత్తులో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తేప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శికి తెలపగా అడ్డుకున్నారని, అయినా పరిశ్రమ యాజమాన్యం స్తంభాలు ఏర్పాటు చేస్తున్నదని మండిపడ్డారు. అధికారులు గుర్తించి స్తాంభాలను రోడ్డుపక్కన కాకుండా పరిశ్రమ స్థలంలో ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సంఘ సేవకుడికి జాతీయ అవార్డు

ఎంపీ రఘునందన్ రావు చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఆనంద కృష్ణారెడ్డి

బొల్లారం, అక్టోబర్ 29: బొల్లారం మున్సిపాలిటీకి చెందిన సంఘ సేవకుడు ఆనంద కృష్ణారెడ్డి అబ్దుల్ కలాం జాతీయ అవార్డును అందుకున్నారు. లంబోదర కల్చరల్ అకాడమీ, భవానీ కూచిపూడి నర్తనశాల సంయుక్తంగా నిర్వహించిన భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమంలో భాగంగా ఆనంద్ కృష్ణారెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. మంగళవారం బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మెడక్ ఎంపీ రఘునందన్ రావు, సరస్వతీ ఉపాసకుడు దైవాజ్ఞ శర్మ, లంబోదర కల్చరల్ అకాడమీ సంస్థ అధినేత డాక్టర్ కళా అశోక్, కూచిపూడి నర్తనశాల అధినేత్రి భవాని చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులతోనే సమాజ శ్రేయస్సు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 29: సమాజ శ్రేయస్సు విద్యార్థులపై ఆధారపడి ఉన్నదని అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అండ్ ఇండియా లిమిటేడ్ జహీరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు 'దేశ శ్రేయస్సు కోసం సమగ్రత, సంస్కృతి'అనే అంశంపై ఉపాన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ విజేతలకు మహుమతులు అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పవర్ గ్రిడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణాబాయి, వైస్ ప్రిన్సిపాల్ కస్తూరి, అధ్యాపకులు వరలక్ష్మి, నవ్యతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

బొల్లారం: ప్రధాని మోదీ సందేశాన్ని ఆన్‌లైన్‌లో వీక్షిస్తున్న వైద్య సిబ్బంది

జహీరాబాద్, అక్టోబర్ 29: న్యాల్‌కల్ పీహెచ్‌సీలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వైద్యాధికారి గణపతిరావు ఆధ్వర్యంలో ధన్వంతరీదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు.

పుల్కల్‌లో..

పుల్కల్, అక్టోబర్ 29: నాయీ బ్రహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం ఆధ్వర్యంలో పుల్కల్‌లో ధన్వంతరి నారాయణ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నాయీ బ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు హరీశ్, గౌరవ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కార్యదర్శి ఆంజనేయులు, రాజు, సత్యనారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, అక్టోబర్ 29: ఆయుర్వేద వైద్యంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్ తెలిపారు. పీహెచ్‌సీలో ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీహెచ్ఈవో శ్రీనివాస్‌రావు ఉన్నారు. ప్రధాని మోదీ సందేశాన్ని వీక్షించారు.

బొల్లారంలో..

బొల్లారం, అక్టోబర్ 29: బొల్లారం పీహెచ్‌సీలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక సందేశాన్ని డాక్టర్ నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆన్‌లైన్‌లో వీక్షించారు. ఆయుర్వేదం మానవాళికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

కొనసాగుతున్న పనులు

జిన్నారం, అక్టోబర్ 29: ఖాజీపల్లి నుంచి బొల్లారం రోడ్డు విస్తరణ పనులను ఆర్కే ఫౌండేషన్ చేపట్టింది. కాజిపల్లి గ్రామ ప్రవేశం మార్గంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇండ్లను ఇంటి యజమానులతో మాట్లాడి తొలిగించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని జీఎంఆర్, జర్నలిస్ట్ కాలనీ రోడ్డును ఆర్కే ఫౌండేషన్ విస్తరణ పనులు చేపట్టింది. రోడ్డు ఎంట్రన్స్‌లో డివైడర్‌తో పాటు హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు పనులు ప్రారంభించింది. జీఎంఆర్, జర్నలిస్ట్ కాలనీ వద్ద బస్సు షెల్టర్ నిర్మాణ పనులు చేపట్టారు. సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఖాజీపల్లి-బొల్లారం రోడ్డు విస్తరణ పనులను గ్రామస్తులతో మాట్లాడి చేపట్టినట్టు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ తెలిపారు.

కోహీర్‌లో ముస్లింల బంద్

కోహీర్, అక్టోబర్ 29: ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన యతి నరసింహానంద్ స్వామి తమ దేవుడిని దూషించాడని ఆరోపిస్తూ మంగళవారం కోహీర్ పట్టణంలోని ముస్లిం వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బంద్ పాటించి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ బాలశంకర్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రాలను అందజేశారు.

గీతంలో దివ్వెల వేడుక

ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

పటాన్‌చెరు, అక్టోబర్ 29: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు దీపావళి వేడుకలను దీపోత్సవం పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి నష్టం కల్గించని దీపాలను విద్యార్థులు తయారు చేసి వెలిగించారు. గీతం ప్రాంగణంలో రంగోలీలు వేసి వర్ణరంజితం చేశారు. గీతం విద్యార్థులు దీపావళి సందడిని ముందస్తుగానే ప్రారంభించారు. స్పార్క్ అండ్ స్పిరిట్ పేరుతో హాలోవీన్‌ను గీతం విద్యార్థులు నిర్వహించారు. మంటలు వెలిగించి దయ్యాలను ప్రారదోశారు. భయంకరమైన వేశాలు వేసి హాలోవీన్ పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో దీపావళి పండుగ గొప్పతనాన్ని వివరించారు.

అయ్యప్పస్వాముల పాదయాత్ర

హత్నూర, అక్టోబర్ 29: మండలంలోని నస్తీపూర్ రామాలయం నుంచి చిట్కుల్ చాముండేశ్వరి ఆలయం వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్ర నిర్వహించారు. గురుస్వామి ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం పాదయాత్రచేసి అనంతరం చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

మాట్లాడుతున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, అక్టోబర్ 29: ప్రభుత్వం ర్యాగింగ్‌ను నిషేధించిందని, ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా నేరమవుతుందని, చట్టం ముందు విద్యార్థులు దోషులుగా నిలబడొద్దని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల నిర్మూళనలో పోలీసుశాఖకు సహకరించాలన్నారు. విద్యార్థులు ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా మెడికల్ కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఎలాంటి సమాచారం ఉన్నా S-Nab 8712656777కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధామాదురి, సూపరింటెండెంట్ అనిల్‌కుమార్ తదితరులున్నారు.

అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు

రాయికోడ్, అక్టోబర్ 29: పది రోజుల క్రితం తప్పిపోయిన వ్యక్తి శవమై తేలాడని స్థానిక ఎస్ఐ నారాయణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిమ్లాపూర్ చౌరస్తా వద్ద ఓ వ్యక్తి గుంతలో పడినట్లు పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం ఈ నెల 18 నుంచి నాగ్వార్ గ్రామానికి చెందిన మహమ్మద్ యూసూఫ్ కనపడడం లేదాని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. మంగళవారం చిమ్లాపూర్ చౌరస్తాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా సమచారం అందుకున్న ఎస్ఐ పరిశీలించాగా మృతుడు మహమ్మద్ యూసూఫ్‌గా గుర్తించారు. మృతదేహం కుల్లిపోవడంతో అక్కడే శవపంచానామ చేశారు. మృతుడు మద్యం మత్తులో ప్రమాదవశాత్తు పడి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రామచంద్రాపురం, అక్టోబర్ 29: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని కొల్లూర్ పోలీసులు పట్టుకొని రిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కి చెందిన సంజిత్‌కుమార్ తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్‌లోని ఏఆర్ హోమ్స్‌లో కూలీగా తోటి కూలీలకు భోజనం సరఫరా చేసే పని చేస్తున్నాడు. అదే సంస్థకు చెందిన లేబర్ అడ్డాలో టీస్టాల్ పెట్టుకున్నాడు. గతంలో తోటి లేబర్ మనోజ్ వద్ద గంజాయి చూసి తనకు కూడా కావాలని అడగడంతో అవకాశం చూసి ఇస్తానని చెప్పాడు. సోమవారం మనోజ్ లేబర్ అడ్డాకు వచ్చి సంజిత్‌కుమార్‌కి కిలో గంజాయి రూ.20వేలకు విక్రయించాడు. ఆ గంజాయిని తీసుకొని అతను లేబర్‌కి విక్రయిస్తున్నట్టు పోలీసులకు సమాచారం రావడంతో మంగళవారం ఎస్సై సురేశ్ నేతృత్వంలో పోలీసులు అతడిని పట్టుకొని విచారించి అతని వద్ద గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

భూసార పరీక్ష పత్రాల అందజేత

భూసార పరీక్ష పత్రాలను అందజేసిన డీఏవో శివ ప్రసాద్

కల్హేర్, అక్టోబర్ 29: పంట పొలాల్లో సేకరించిన మట్టి నమూనాలను సంగారెడ్డి భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షించిన పత్రాలను రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ అందజేశారు. మంగళవారం మండల కేంద్రమైన కల్హేర్‌లోని రైతు వేదికలో నాగ్‌దర్, కృష్ణాపూర్, మాసాన్‌పల్లి, మహాదేవుపల్లి, మార్డి గ్రామాలకు చెందిన రైతులతో కలిసి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పత్తి పంట నాణ్యత ప్రమాణాలు, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఇందిరానగర్ గ్రామానికి చెందిన సిద్ధుగొండ జేజీఎల్ 24423 రకం వరి విత్తనాలను కల్హేర్‌లో కొనుగోలు చేసి వానకాలంలో విత్తారు. పొట్ట దశ నుంచి గొలకలు పెట్టడం లేదని రైతు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పొలాన్ని పరిశీలించారు. పంట ఎదగకపోవడానికి కారణాలను శాస్త్రవేత్తలు పరీక్షించి చెబుతారన్నారు. కార్యక్రమంలో ఏడీఏ నూతన్‌కుమార్, ఎస్‌టీఎల్ ఏడీఏ అంబికా సోని, ఎస్‌టీఎల్ ఏవో శ్రీకాంత్ రాహుల్, ఏఈవోలు సంతోష, కృష్ణవేణి, ప్రతిభ, వంశీ వర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

హెవీ వెహికల్స్‌ని అరికట్టాలి

రామచంద్రాపురం, అక్టోబర్ 29: తెల్లాపూర్‌లోని రేడియల్ రోడ్డు ఎక్స్‌టెన్షన్-30 మీదుగా రోజూ హెవీ వెహికల్స్ తిరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ అన్నారు. మంగళవారం కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌లో టీనా సభ్యులు ఇన్‌స్పెక్టర్ రవీందర్‌ను కలిపి వినతిపత్రం అందజేశారు. రేడియల్ రోడ్డుపై ఇష్టానుసారంగా హెవీ వెహికల్స్ తిరుగడంతో సాధారణ వాహదారులు, విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హెవీ వెహికల్స్ కారణంగా రోడ్డు పూర్తిగా పాడవుతుందని చెప్పారు. హెవీ వెహికల్స్‌ని అరికట్టాలని ఇన్‌స్పెక్టర్‌ని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు.

దివాళి సందడి

బొల్లారంలో దీపావళి పండుగ సందడి మొదలైంది. మంగళవారం పూజా అలంకరణ వస్తువులు, పటాకులు, నూతన వస్త్రాల కొనుగోళ్లతో వ్యాపార సంస్థలు కళకళలాడుతున్నాయి. కొనుగోలుదారులతో దుకాణాలు కిక్కిరిసిపోయాయి.

- బొల్లారం, అక్టోబర్ 29

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబర్ 29: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండాపూర్, కంది మండలాలకు చెందిన 63 మంది, ఇతరులు 12మంది బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ దవాఖానల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ అసరాగా నిలుస్తుందన్నారు. సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణగౌడ్, మోహన్‌రెడ్డి, పాండు, శ్రీధర్‌రెడ్డి, మాణిక్ ప్రభు, రుక్మోద్దీన్, నగేశ్ పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

సంగారెడ్డి: 3కేరన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు, యువకులు

సంగారెడ్డి, అక్టోబర్ 29: పక్షవాతం భారిన పడిన బాధితులకు వ్యాయామంతో బయటపడే అవకాశాలు ఉన్నాయని హోప్ న్యూరో, కార్డియాక్ దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహం నుంచి కేఎస్‌సీ వరకు 3 కే రన్ నిర్వహించారు. ఈ కార్యమాన్ని అదనపు ఎస్పీ సంజీవరావు జెండా ఊపి ప్రారంభించారు. ఐఎంఎం అధ్యక్షుడు డాక్టర్ ఉషా కిరణ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అతిమేల మాణిక్ పాల్గొన్నారు.

తారా కళాశాల ఆధ్వర్యంలో..

సంగారెడ్డి కలెక్టరేట